# Inauguration of Operation Theatre Complex at AIIMS Bibinagar

## పండుగను తలపించాలి



బీబీనగర్ : కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

కోరారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, మిషన్ భగీరథ ఇంజనీర్లు పాల్గొన్నారు.

**క్రీడలతో మానసికోల్లాసం**

**బీబీనగర్** : క్రీడలు దేహదారుద్యానికి, మానసికోల్లాసానికి దోహదపడుతాయని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ క్లబ్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్‌ను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఎయిమ్స్ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఎయిమ్స్ ఆవరణలో మొక్క నాటి దానికి నైతిక్ అని నామకరణం చేశారు. డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ విద్యార్థులతో కమిటీలు వేసి అన్ని రకాల క్రీడలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ రాహుల్ సింగ్, సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, పీఆర్ ఇన్‌చార్జ్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

*Source: Sakshi Dated: 27-08-2021*

# మానసిక వికాసానికి క్రీడలు దోహదం

బీబీనగర్, ఆగస్టు 26: క్రీడలు దేహదారుఢ్యానికి, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతాయని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బీబీనగర్ ఏయిమ్స్‌లోని స్పోర్ట్స్ క్లబ్, ఆపరేషన్ థియేటర్, కాంప్లెక్స్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఏయిమ్స్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తామన్నారు. జనవరి 22లో ఏయిమ్స్‌లో ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించనున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియ తెలిపారు. అనంతరం ఏయిమ్స్ ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నైతిక్ అని పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాహుల్‌సింగ్, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం


వైద్య విద్యార్థులతో కలెక్టర్ పమేలా సత్పతి, ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

**- చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలి**

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**బీబీనగర్ ఆగస్టు 26(ప్రభ న్యూస్):** విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని చదువుతో పాటు ఆటపాట ల్లో రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని సందర్శించి స్పోర్ట్స్ క్లబ్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ను ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విద్యార్థులు చదువు తో పాటు క్రీడలు ఎంతో అవసరమని ఎయిమ్స్ ఆసుపత్రిని సందర్శించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎయిమ్స్ అభివృద్ధి కి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఎయిమ్స్ ఆవరణలో మొక్కలు నాటి నైతిక్ అని నామకరణం చేశారు. ఎయిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ వచ్చే జనవరి లో 12 ఎయిమ్స్ కలిపి ఐపీఎల్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా విద్యార్థులతో కమిటీలు వేసి అన్ని రకాల క్రీడలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ రాహుల్ రంగ్, మెడికల్ సూపరింటెండెంట్ నీరాజ్ అగర్వాల్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ శ్యామల వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 27 August 2021
https://epaper.prabhanews.com/c/62723872

*Source: Prabhanews Dated: 27-08-2021*

# జనవరిలో బీబీనగర్ ఎయిమ్స్‌లో ఏపీఎల్

బీబీనగర్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరిలో దేశంలోని 12 ఎయిమ్స్ వైద్య విద్యార్థులతో ఏపీఎల్(ఎయిమ్స్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ క్లబ్, ఆపరేషన్ థియేటర్‌ను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ఆటలతోపాటు చదువులోనూ రాణించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి ఆవరణలో మొక్క నాటి 'నైతిక్' అని పేరు పెట్టారు. స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభం సందర్భంగా డైరెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో డీన్ రాహుల్ నారంగ్, డిప్యూటీ డైరెక్టర్ అనంతరావు, పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డాక్టర్ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



ఎయిమ్స్‌లో ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభిస్తున్న యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చిత్రంలో డైరెక్టర్ వికాస్ భాటియా, తదితరులు